క్లుప్తంగా

సీనియర్ అధ్యాపకుడికి అవార్డు


వెంకటరమణారెడ్డి

నల్లగొండ టూటౌన్: మహాత్మాగాంధీ యూనివర్సిటీ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి మంగళవారం 2025 రాస్ట్ ఫెలోషిప్ అవార్డు అందుకున్నారు. వెంకటరమణారెడ్డి వ్యవసాయ అనుబంధ, మార్కెట్, సంప్రదాయక సంతలపై పరిశోధనలు చేసినందుకుగాను వెస్టర్న్ గార్డ్స్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్స్ అండ్ టెక్నాలజీ వారు రాస్ట్ ఫెలోషిప్ అవార్డుకు ఎంపిక చేశారు. వెంకటరమణారెడ్డికి వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, రిజిస్ట్రార్ అల్వాల రవి, ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

సదర్ సమ్మేళనానికి మంత్రికి ఆహ్వానం


పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి

నల్లగొండ: పట్టణంలోని ఎన్జీ కాలేజీ మైదానంలో ఈ నెల 25న జరుగనున్న సదర్ సమ్మేళనం కార్యక్రమానికి హాజరుకావాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంగళవారం హైదరాబాదులో జిల్లా అఖిల భారత యాదవ సంఘం నాయకులు కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సదర్ సమ్మేళనం పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏడు కొండలు, అల్లి సుభాష్‌యాదవ్, గుండెబోయిన వెంకన్న యాదవ్, మద్ది శ్రీనివాస్ యాదవ్, గంగుల చందు, వంశీ యాదవ్, బెల్లి నాగరాజుయాదవ్, చిన బోయిన వెంకన్న యాదవ్, శివ, వంశీ, లింగయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎల్లమ్మ ఆలయంలో పూజలు


పూజలో పాల్గొన్న భక్తులు

కనగల్: మండలంలోని దర్వేశిపురం స్టేజీ వద్ద గల శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో మంగళవారం బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి పూజలు చేశారు. అర్చకులు నాగోజు మల్లాచారి అమ్మవారికి అలంకరణ చేసి పూజలు చేసిన అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో అర్చకులు గాదె దామోదర్‌రావు, ఉమామహేశ్వరరావు, శ్రీనివాసచారి, ఫణి, నాగరాజు సిబ్బంది కూసం ఉపేందర్‌రెడ్డి, కట్ట రాజయ్య, ఎస్ ఆంజనేయులు, జినుకుంట్ల నాగరాజు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ప్రశాంతత

నల్లగొండ టూటౌన్: క్రీడలతో విద్యార్థులకు మానసిక ప్రశాంతత, దేహదారుఢ్యం కలుగుతుందని నీలగిరి మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని మేకల అభినవ్ అవుట్‌డోర్ స్టేడియంలో మంగళవారం బాలికల ఖోఖో, అథ్లెటిక్స్ సెలెక్షన్స్ పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి డి.విమల, నియోజకవర్గ కన్వీనర్లు శోభారాణి, జయరాజు, రాజశేఖర్‌రెడ్డి, జంగయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీదేవి, యుగంధర్‌రెడ్డి, కవిత, రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దీక్ష కరపత్రం విడుదల

నాంపల్లి: మండల కేంద్రంలో మంగళవారం హనుమాన్ శక్తి జాగరణ సమితి యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి పానగంటి మహేష్ గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష మద్దిమడుగు కరపత్రం ఆవిష్కరించారు. అనంతరం మహేష్ గౌడ్ మాట్లాడుతూ ఈ నెల 23 నుంచి 26 వరకు హనుమాన్ దీక్ష పీఠాధిపతి కేతావత్ జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో దీక్షా స్వాములకు మాలధారణ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోట రఘునందన్, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి ఆనంద్, గోలి కృష్ణ., కర్నాటి గోవర్ధన్, సంగెం గణేష్, పోలోజు వెంకటాచారి, బచ్చనబోయిన శంకర్, గుర్రం శ్రీరాములు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం


బుస్సు రేణుక

చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన ఓ యువతి మిస్సింగ్ కేసును నమోదు చేసినట్లు చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ మంగళవారం తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన బుస్సు రేణుక పీజీ పూర్తి చేసి ఇంటి వద్దనే ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. కాగా ఈ నెల 4వ తేదీన కుటుంబ సభ్యులకు చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. బంధువుల ఇళ్లలో ఆచూకీ తీసినప్పటికీ ఆమె జాడ లేకపోవడంతో యువతి తండ్రి యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అసంపూర్తిగా ఆరోగ్య ఉప కేంద్రాలు


వట్టిమర్తిలో స్లాబ్ వరకు పూర్తయిన హెల్త్ సబ్ సెంటర్ భవనం


చిట్యాలలో హెల్త్ సబ్ సెంటర్ భవనం

- ఒక్కో భవనానికి రూ.20 లక్షలు మంజూరు
- పనులు పూర్తి చేయించడంలో అధికారుల అలసత్వం

చిట్యాల: గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఎన్‌హెచ్ఎం(నేషనల్ హెల్త్ మిషన్) ద్వారా ఆరోగ్య ఉప కేంద్రాల భవనాల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుంది. అయితే ఆ నిధులతో ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాలను పూర్తి చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతోంది. సకాలంలో పనులు పూర్తి చేయకపోవడంతో భవన నిర్మాణ సామగ్రి ధరలు పెరిగి పనులు అసంపూర్తిగా నిలిచిపోతున్నాయి. ఇందుకు ఉదాహరణ చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న హెల్త్ సబ్ సెంటర్ భవన నిర్మాణాలు.

హెల్త్ సబ్ సెంటర్‌ల మంజూరు ఇలా..

చిట్యాల పీహెచ్‌సీ పరిధిలోని వట్టిమర్తి, తాళ్ళవెల్లంల, వెంకటాపురం, చిట్యాలలో హెల్త్ సబ్ సెంటర్‌లు మంజూరయ్యాయి. అదేవిధంగా వెలిమినేడు పీహెచ్‌సీ పరిధిలో గుండ్రాంపల్లి, పెద్దకాపర్తి, చిన్నకాపర్తి వెలిమినేడు గ్రామాల్లో హెల్త్ సబ్ సెంటర్‌లకు భవనాలు మంజూరయ్యాయి. ఎన్‌హెచ్ఎం ద్వారా 2023లో ఒక్కో భవనానికి ఇరవై లక్షల రూపాయల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధుల ద్వారా ఆరోగ్య ఉప కేంద్రంలో వైద్య పరీక్షల గది, పేషెంట్ గది, రెండు బాత్ రూమ్‌లు, మందుల నిల్వ గదులను నిర్మించాల్సి ఉంది.

అదనంగా నిధులు విడుదల చేస్తేనే..

ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చిట్యాల, గుండ్రాంపల్లి గ్రామాల్లోని హెల్త్ సబ్ సెంటర్ల భవన నిర్మాణ పనులు ఓ స్థాయి వరకు పూర్తయ్యాయి. అదనంగా మరో రూ.ఐదు లక్షల నిధులు మంజూరయితే మిగిలిన పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. వెలిమినేడు, వెంకటాపురం, పెద్దకాపర్తి గ్రామాల్లో హెల్త్ సెంటర్‌ల నిర్మాణాలకు స్థలం కొరతతో పనులు ప్రారంభం కాలేదు. వట్టిమర్తిలో సబ్‌సెంటర్ స్లాబ్ వరకు పూర్తయ్యింది. చిన్నకాపర్తిలో ఇటీవల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చేపట్టిన పనులకు వెంటనే నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్‌లు సైతం నిర్మాణ పనుల్లో వేగం పెంచడం లేదు. అసంపూర్తిగా ఉన్న భవన నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడంతోపాటు అదనపు నిధులు మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులను, అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.

స్లాబ్ వరకు మాత్రమే పూర్తయింది



వట్టిమర్తి గ్రామంలో 2023లో ఎన్‌హెచ్ఎం ద్వారా ఇరవై లక్షల రూపాయలు మంజూరు కాగా అప్పటి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కానీ నిధుల మంజూరులో జాప్యం, కాంట్రాక్టర్, అధికారుల నిర్లక్ష్యంతో హెల్త్‌సెంటర్ భవనం స్లాబ్ వరకు మాత్రమే పూర్తయింది. అవసరమైన నిధులను మంజూరు చేసి హెల్త్ సబ్‌సెంటర్ భవనాన్ని పూర్తి చేసి గ్రామస్తులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అధికారులు సహకరించాలి.

–మేడి రాజు, వట్టిమర్తి

అదనపు నిధులు కావాలి

చిట్యాల మండలంలోని పలు హెల్త్ సబ్ సెంటర్‌ల నిర్మాణ పనులు స్థలం కొరతతో ప్రారంభం కాలేదు. చిట్యాల, గుండ్రాంపల్లిలో మంజూరైన నిధుల మేరకు పనులు పూర్తయ్యాయి. ఈ నిర్మాణాలు పూర్తయ్యేందుకు అదనపు నిధులు కావాలి. మరికొన్ని హెల్త్ సబ్ సెంటర్‌ల నిర్మాణాలకు నిధుల విడుదలలో జాప్యం కావడంతో భవన నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్‌లు వేగంగా చేయడం లేదు.

–సందీప్‌రెడ్డి, చిట్యాల పీఆర్ ఏఈ

కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది కలగొద్దు

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

చిట్యాల : కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా ధాన్యం కాంటాలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్కెటింగ్ శాఖ అధికారులకు సూచించారు. చిట్యాలలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గత వ్యవసాయ సీజన్‌లో ఏర్పాటు చేసిన ప్రాంతాల్లోనే తిరిగి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, ఆర్డీఓ అశోక్‌రెడ్డి, డీసీఎస్ఓ పత్యానాయక్, మార్కెటింగ్ ఏడీ ఛాయాదేవి, మార్కెటింగ్ డీఎం గోపికృష్ణ, సివిల్ సప్లయ్ డీటీ దీపక్, ఇన్‌చార్జి తహసీల్దార్ విజయ, ఎంఆర్ఐ జానిపాషా, పీఏసీఎస్ సీఈఓ బ్రహ్మాచారి, ఏఎంసీ సెక్రటరి జానయ్య, సూపర్‌వైజర్లు నాగరాజు, మల్లికార్జున్, ఏఈఓ మనీషా తదితరులు పాల్గొన్నారు.

రైతులు మద్దతు ధర పొందాలి

కనగల్ : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తీసుకొచ్చిన మద్దతు ధర పొందాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. మంగళవారం కనగల్ మండలంలోని దోరెపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు వారి కల్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టి ఎలాంటి తాలు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ఆర్డీఓ వై.అశోక్‌రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, తహసీల్దార్ పద్మ, ఎంపీడీఓ సుమలత, ఏపీఎం మైసేశ్వరరావు పాల్గొన్నారు.


చిట్యాల: పెద్దకాపర్తిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నకిరేకల్ ఎమ్మెల్యే వీరేశం


కనగల్ : దోరెపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

చిట్యాల: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లో రైతులు తాము పండించిన ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. చిట్యాల మండలం పెద్దకాపర్తి, చిన్నకాపర్తి గ్రామాల్లో వెలిమినేడు పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ జయలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ కాటం వెంకటేశం, మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, డైరెక్టర్‌లు ఎదుళ్ళ అజిత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జనగాం రవీందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండల పరిధిలో పీఏసీఎస్ కేంద్రాల్లో మంగళవారం ధాన్యం కొనుగోళ్లు ప్రారంభమయ్యాయి. పానగల్లు 1, 2 రెండు కేంద్రాల్లో 1100 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. అదేవిధంగా నల్లగొండ మండలంలోని 6 ఐకేపీ కేంద్రాల్లో ఎలాంటి కొనుగోళ్లు ప్రారంభం కాలేదని అధికారులు తెలిపారు. ధాన్యం తేమ శాతం వచ్చాక కొనుగోళ్లు ప్రారంభిస్తామన్నారు.

సిరి ధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

చండూరు : సిరి ధాన్యాలు కొర్రలు, సామలు, అరికలు, ఊదలు, అండుకొర్రలు వినియోగించడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని సీడీపీఓ లావణ్య అన్నారు. మంగళవారం చండూరు మండలంలోని బోడంగిపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో జరిగిన పోషణ పక్షం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందినవారికి బహుమతులు అందించారు. కార్యక్రమంలో మంచికంటి ట్రస్ట్ ఇన్‌చార్జ్ మంచికంటి వెంకటరమణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ యాదమ్మ, ఇన్‌చార్జ్ హెచ్ఎం శంకర్‌రెడ్డి, అంగన్‌వాడీ టీచర్ వనజాత పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో పోషకాలు అధికం

మునుగోడు: నానబెట్టిన చిరుధాన్యాల్లో పోషకాలు అధికంగా ఉంటాయని, గర్భిణులు, బాలింతలతోపాటు కిశోర బాలికలు చిరుధాన్యాలు తీసుకోవాలని ఏసీడీపీఓ వెంకటమ్మ సూచించారు. పోషక మాసోత్సవంలో భాగంగా మంగళవారం మునుగోడులోని అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శివేష, సీసీ వసంత, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, పద్మ, వినోద పాల్గొన్నారు.


మునుగోడు: అవగాహన కల్పిస్తున్న అధికారులు

కట్టంగూర్ : పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. మంగళవారం కట్టంగూర్ హైస్కూల్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అశ్రిత స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ అభియాన్, ఆరోగ్య పరీక్షలు, బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపవైజర్‌లు శారదారాణి, పద్మావతి, వైద్యాధికారి ప్రియాంక, రాంరెడ్డి, ఫార్మసిస్ట్ విజయకుమార్, ఏఎన్ఎం ఉదయ, అంగన్‌వాడీ టీచర్లు పద్మ, భిక్షవమ్మ, సైదమ్మ, శోభారాణి, సంధ్య, వాణి, హసీనా పాల్గొన్నారు.

ఎస్ఐపై ఎస్పీకి ఫిర్యాదు

మర్రిగూడ, నల్లగొండ : తమపై ఎస్ఐ అక్రమంగా కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపిస్తూ మర్రిగూడ మండలంలోని దామెరభీమనపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ మరుసటి రోజు తాము గ్రామంలో దుర్గామాత విగ్రహ శోభాయాత్ర నిర్వహిస్తున్న సమయంలో ఎస్ఐ కృష్ణారెడ్డి తన సిబ్బందితో వచ్చి సౌండ్ బాక్స్ విషయమై తమతో వాగ్వావాదం చేశారని అన్నారు. తమపై కేసు నమోదు చేస్తామని, రౌడీ షీట్ ఓపెన్ చేస్తామని చెప్పి అక్రమంగా కేసులను పెట్టి బైండోవర్ చేసి తమ జీవితాలను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఎస్పీ అందుబాటులో లేకపోవడంతో కార్యాలయంలో వినతి అందజేశారు. ఫిర్యాదు చేసిన వారిలో అచ్చిని సైదయ్య, గొరిగె లింగయ్య, రజనీకాంత్, బీరప్ప, శివ, శంకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

చండూరు : పట్టణంలోని రోడ్ల వెంట తోపుడు బండ్లు, డబ్బాలు వేసుకుని చిరు వ్యాపారం చేసుకుంటున్న పేదలకు ఇచ్చిన నోటీసులను ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మంగళవారం చండూరు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 30 ఏళ్లుగా 100 మంది కార్మికులు రోడ్ల వెంట బండ్లు ఏర్పాటు చేసుకుని చిరువ్యాపారం చేసుకుంటున్నారని, రోడ్డు విస్తరణ పేరుతో ఇప్పుడు వాటిని తీసివేయాలని అనడం అన్యాయమన్నారు. చిరువ్యాపారులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ ధనుంజయ్, వెంకటేశం, ఇరిగి యాదయ్య, గంట యాదగిరి, దేవయ్య, వాజిద్, నరసింహ, నాగరాజు, వాణి, వెంకటేశం, జహంగీర్, అంజమ్మ, చిరు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

కట్టంగూర్ : రైతులు సబ్సిడీ వేరు శనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల రైతు వేదికలో జాతీయ నూనె గింజల ఉత్పత్తి ప్రోత్సాహక పథకం (ఎన్ఎంఈఓ) కింద 100 శాతం సబ్సిడీపై వచ్చిన వేరు శనగ విత్తనాలను అయిటిపాముల క్లస్టర్ పరిధిలోని ఎఫ్‌పీఓ రైతులకు ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. ఎఫ్‌పీఓ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ గుత్తా మంజుల, ఏడీఏ ఎండీ జానిమియా, తహసీల్దార్ పుష్పలత, ఏఓ గిరిప్రసాద్, మాజీ జెడ్పీటీసీ మాద యాదగిరి, పెద్ది సుక్కయ్య, ఏఈఓ రమణ, పరుశురాం, ఎఫ్‌పీఓ చైర్మన్ సైదమ్మ పాల్గొన్నారు.


విత్తనాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

గిగ్ వర్కర్లకు సురక్ష బీమా యోజన


నకిరేకల్ : అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్

నకిరేకల్ : ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కేవలం సంవత్సరానికి రూ.20 చెల్లించి రూ.2లక్షల బీమా రక్షణ పొందవచ్చని నకిరేకల్ మున్సిపల్ కమిషనర్ రంజిత్‌కుమార్ తెలిపారు. నకిరేకల్ మున్సిపల్ కార్యాలయంలో ప్రమాద బీమా యోజనపై మంగళవారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెలివరీ బాయ్స్, కొరియర్ సిబ్బంది, మోటార్ సైకిల్ ద్వారా జీవనోపాధి పొందే వారు తప్పని సరిగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 ఏళ్ల నుంచి 70 ఏళ్ల వయస్సు మధ్య గల వారు బీమా తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు మరణం లేదా అంగవైకల్యం సంభవించిస్తే ఈ బీమా వర్తిస్తుందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్, ఏఈ గౌతం కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తులు సమర్పించాలి

నల్లగొండ టూటౌన్: నల్లగొండ మున్సిపాలిటీ పరిధిలోని గిగ్ వర్కర్లు (డెలివరి బాయ్స్)కు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఇన్సూరెన్స్ కల్పించేందుకు మున్సిపల్ కార్యాలయంలోని కంట్రోల్ రూమ్‌లో కౌంటర్ ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 70 సంవత్సరాల వయసు గల వారు సంవత్సరానికి రూ. 20 కట్టి ఈ బీమా పథకంలో చేరాలన్నారు. దరఖాస్తు ఫారాలను కౌంటర్‌లో సమర్పించాలని సూచించారు.

రైతులు, అధికారుల మధ్య ఘర్షణ

రామగిరి(నల్లగొండ): భూ వివాదంలో రైతులకు, అధికారుల మధ్య ఘర్షణకు చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం.. నల్లగొండ మండలం కొత్తపల్లి రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 130లో ఎస్సీలకు చాలా ఏళ్ల క్రితం 15 ఎకరాల భూమిని ప్రభుత్వం కేటాయించింది. కొన్నేళ్లుగా వారు భూమిని సాగు చేస్తున్నారు. అయితే అదే సర్వే నంబర్‌లో మూడు ఎకరాల భూమిని క్రిస్టియన్ల శ్మశానవాటికకు కేటాయించడంతో మంగళవారం హద్దులు పాతేందుకు అధికారులు పోలీసుల సమక్షంలో ప్రయత్నించారు. విషయం తెలుసుకున్న బాధిత రైతులు.. అధికారులను, క్రిస్టియన్ సభ్యులను అడ్డుకున్నారు. దీంతో వారి మధ్య తోపులాట జరిగింది.

తహసీల్దార్ వివరణ

కొత్తపల్లి గ్రామ పరిధిలో నెలకొన్న ఘర్షణకు సంబంధించి తహసీల్దార్ పరశురామ్‌ను వివరణ కోరగా.. నల్లగొండ మండలం కొత్తపల్లి గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 130లో మూడు ఎకరాలు పూర్తిగా ప్రభుత్వ భూమి అని, అది సాగులో లేదని, ఎవరికి కేటాయించలేదని తెలిపారు. ఆ భూమిని శ్మశానవాటిక కోసం గుర్తించడానికి గ్రామ కార్యదర్శితో కలిసి హద్దులు పెట్టేందుకు మంగళవారం రెవెన్యూ సిబ్బంది వెళ్లారని వివరించారు.

కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఓబీసీకి ఇవ్వాలని వినతి

నల్లగొండ టౌన్: కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్ష పదవి ఓబీసీకి ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మహంతికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మిర్యాల యాదగిరి, మునాస ప్రసన్నకుమార్, జెర్రిపోతుల రమేష్‌గౌడ్, మల్లెబోయిన సతీష్‌యాదవ్, బక్కతట్ల వెంకన్నయాదవ్, కట్ట హరిబాబు పాల్గొన్నారు.


వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పున్న కైలాష్‌కు అధ్యక్ష పదవి ఇవ్వాలని..

ఓబీసీలకు బలమైన నాయకుడిగా పనిచేస్తున్న పున్న కైలాష్ నేతకు డీసీసీ అధ్యక్ష పదవి ఇవ్వాలని కోరుతు మంగళవారం నల్లగొండలో ఏఐసీసీ జనరల్ సెక్రటరీ మహంతికి బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఏర్పుల శ్రవణ్ కుమార్ వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట ఫయాజ్ ఉస్మాన్, నరేష్‌నాయక్, శంకర్, నగేష్, శ్రీకాంత్ ఉన్నారు.

సీపీఎం నాయకుడికి నివాళి

నకిరేకల్ : పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సీపీఎం నాయకుడు సుంకి యాదగిరి నాలుగో వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా యాదగిరి చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల పూలమాల వేసి నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ సుంకి మణెమ్మ, పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్‌గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు చెన్నబోయిన నాగమణి, వంటిపాక కృష్ణ, సాకుంట్ల నర్సింహ, గుడుగుంట్ల బుచ్చిరాములుగౌడ్, పన్నాల శశికళ, శోభన్, ఆదిమల్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

రికార్డుల తనిఖీ


రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎల్‌పీఓ వెంకటేశ్వరరావు

నార్కట్‌పల్లి: మండల పరిధిలోని ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీలో నిధుల దుర్వినియోగం జరిగిందని ఆ గ్రామానికి చెందిన వాడపల్లి నవీన్ గ్రీవెన్స్ డే లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాగా మంగళవారం డీఎల్‌పీఓ వెంకటేశ్వరరావు ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీని సందర్శించి రికార్డులను తనిఖీ చేసి నల్లగొండకు తీసుకెళ్లారు. రూ.10 లక్షలు దుర్వినియోగం జరిగాయని గత సంవత్సరం ఎంబీ రికార్డులు సక్రమంగా లేవని ఫిర్యాదులు వచ్చాయని డీఎల్‌పీఓ తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి చిరుమర్తి వెంకన్న ఉన్నారు.

డీఎల్‌పీఓకు వినతి

ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్వహించే కొబ్బరికాయల టెండర్ నిలిపివేయాలని కోరుతూ ఆ గ్రామస్తులు డీఎల్‌పీఓ వెంకటేశ్వరరావుకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గత వేలందారులు దాదాపు రూ.43 లక్షల వరకు బకాయిలు ఉన్నారని తెలిపారు. బకాయిలు పూర్తిగా వసూలు చేసిన అనంతరం టెండర్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. దుకాణదారులు రేగెట్ట శ్రీనివాసరెడ్డి, నంద్యాల మధుసూదన్ రెడ్డి, నల్ల చంద్రశేఖర్, నల్ల సర్దార్, వనం శంకర్, వడ్డేపల్లి లింగస్వామి, చిక్కుల రవి, నంద్యాల మంజుల, నంద్యాల లావణ్య, మమత, యాదమ్మ, మంగమ్మ, జయమ్మ, ఫాతిమా, కొరివి మణెమ్మ, విమల, ఎల్లమ్మ, మల్లమ్మ, కల్లూరు అంజయ్య, అండాలు పాల్గొన్నారు.

నేటి నుంచి గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

నకిరేకల్ : మండలంలోని అన్ని గ్రామాల్లో పశువైద్యశాల ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14వ తేదీ వరకు పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించనున్నట్లు నకిరేకల్ మండల పశు వైద్యాధికారులు జె.రాంరెడ్డి, బి.రవికుమార్ మంగళవారం తెలిపారు. ఆయా గ్రామాల రైతులు తమ పశువులకు టీకాలు వేయించాలని సూచించారు.

మర్రిగూడ : మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో బుధవారం నుంచి వచ్చే నెల 14 వరకు పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయనున్నట్లు మర్రిగూడ మండల పశువైద్యాధికారి డాక్టర్ సురేందర్ తెలిపారు. పశు వైద్యులు యమున, ఫసీయొద్దిన్ నేతృత్వంలో రెండు బృందాలుగా టీకాలు వేస్తారని అన్నారు.

అలుగు వద్ద ఎమ్మెల్యే సందడి

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామ పెద్ద చెరువు పూర్తి స్థాయిలో నిండి అలుగు పోస్తోంది. మంగళవారం ఆ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించేందుకు వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.. తిరుగు ప్రయాణంలో అలుగు పోస్తున్న చెరువును చూసి ఆగారు. అనంతరం చెరువు అలుగు వద్దకు వెళ్లి నీటిని చేతిలోకి తీసుకుని ఆనందం వ్యక్తం చేస్తూ కాసేపు గడిపారు.


చిన్నకాపర్తిలో పెద్ద చెరువు అలుగు వద్ద ఎమ్మెల్యే వేముల వీరేశం

ఎఫ్‌పీఓ ఆర్థికంగా అభివృద్ధి చెందాలి


ఎరువుల దుకాణం ప్రారంభిస్తున్న శ్రీకృపాశంకర్, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి

కట్టంగూర్ : కట్టంగూర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర ఇఫ్కో మార్కెటింగ్ మేనేజర్ శ్రీకృపాశంకర్ అన్నారు. మంగళవారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల జీపీ పరిధి గంగదేవిగూడెంలో గల ఎఫ్‌పీఓ కార్యాలయంలో ఇఫ్కో ఎరువుల దుకాణాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పురుగుల మందులు, డ్రోన్ స్ప్రేలు, ఎరువుల వినియోగం వంటి అంశాల్లో రైతులకు ఇఫ్కో సహకరిస్తుందని తెలిపారు. ఆరుతడి పంటలతో రైతులకు ఆదాయం పెంచడం, పెట్టుబడి ఖర్చు తగ్గించడం, వ్యవసాయ యాంత్రీకరణలో తమ సహకారం ఉంటుందన్నారు. కట్టంగూర్ ఎఫ్‌పీఓను రాష్ట్రంలో ప్రథమ స్థానానికి తీసుకెళ్లేందుకు కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఇఫ్కో జిల్లా మేనేజర్ వెంకటేశ్, ఎఫ్‌పీఏ అడ్వయిజర్ మాజీ ఎమ్మెల్యే నంద్యాల నర్సింహారెడ్డి, నాబార్డ్ మేనేజరు రవీంద్ర నాయక్, ప్రాణధార చైర్మన్ పుండరీకాక్ష, ఐఆర్‌డీఎస్ చైర్మన్ రమేష్, సీఈఓ రమేష్, కోణం ఫౌండేషన్ ప్రతినిధులు అంజయ్య, పరుశురాములు తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మర్రిగూడ : జిల్లా స్థాయి ఎస్జీఎఫ్ క్రీడల్లో అండర్ –17 ఖోఖో బాలికల విభాగంలో మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినులు ప్రతిభ చాటినట్లు ప్రిన్సిపాల్ ఉయ్యాల వెంకటేష్‌గౌడ్ తెలిపారు. నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థినులు బి.కావ్య, ఎస్.కావ్య, ఐ.భార్గవి, వి.అంజలిలు ప్రతిభ చాటి ద్వితీయ బహుమతి సాధించినట్లు పేర్కొన్నారు. విజేతలను, పీడీ రాంనరేష్‌ను మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించారు. కార్యక్రమంలో ఎస్జీఎఫ్ జిల్లా సెక్రటరీ విమల, పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

కనగల్: తెలంగాణ కుమ్మరి సంఘం జిల్లా స్థాయి సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిధిలోని దర్వేశిపురం స్టేజీ వద్ద ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏడుకొండల వెంకటేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం జిల్లా కన్వీనర్‌గా రాధారపు భిక్షపతి, కో కన్వీనర్‌గా గంగాధరి వెంకటేశ్వర్లు, మహిళా విభాగం జిల్లా కన్వీనర్‌గా ఎగిరిశెట్టి అనితను ఎన్నుకున్నారు. నల్లగొండ, నకిరేకల్, మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లుగా నిమ్మనగోటి శ్యాంప్రసాద్, ఎస్.వెంకన్న, చిలువేరు సత్తయ్యలు ఎన్నికయ్యారు.


పుట్టినరోజు సందర్భంగా బాలకిషన్‌ను సన్మానిస్తున్న గుండు వెంకటేశ్వర్లు, అంబటి వెంకన్న